(సమగ్ర తెలుగు డిజిటల్ దినపత్రిక)
ప్రజావేదిక
PRAJA VEDIKA TELUGU DAILY




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 4 సంచిక : 194 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 25-04-2026 పేజీలు : 6 Digital Edition

## మంత్రులు, ఎమ్మెల్యేల

# జీతాల్లో కోత..

- తెలంగాణలో రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపుల కోసం కీలక నిర్ణయం
- రిటైర్డ్ ఉద్యోగులకు రూ.6,200 కోట్ల బకాయిల చెల్లింపునకు తెలంగాణ కేబినెట్ ఆమోదం
- వచ్చే 100 రోజుల్లో ఈ మొత్తాన్ని విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయం
- నిధుల సమీకరణకు డిప్యూటీ సీఎం నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు
- గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ భారం పడిందని మంత్రి పొంగులేటి విమర్శ
- మంత్రులు, ఎమ్మెల్యేల జీతాల్లో 50% కోత విధించే ప్రతిపాదనకు కేబినెట్ సుముఖత



**హైదరాబాద్, ఏప్రిల్ 24 న్యూస్ డెస్క్:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని విశ్రాంత ఉద్యోగులకు భారీ ఊరట కల్పిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. గత పదేళ్లుగా పేరుకుపోయిన రూ.6,200 కోట్ల రిటైర్మెంట్ బకాయిలను రాబోయే 100 రోజుల్లో చెల్లించాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించింది. 2014 తర్వాత పదవీ విరమణ పొంది, రావాల్సిన ప్రయోజనాలు అందక ఇబ్బందులు పడుతున్న ఉద్యోగుల పట్ల మానవీయ దృక్పథంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. బకాయిల చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేసేందుకు, అవసరమైన నిధుల సమీకరణకు ప్రభుత్వం తక్షణమే ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు సభ్యులుగా ఉన్న ఈ 'రెవెన్యూ రిసోర్సెస్ మొబిలైజేషన్ కమిటీ' నేటి నుంచే కార్యాచరణను ప్రారంభించనుంది. ఉద్యోగ, ఉపాధ్యాయ, విశ్రాంత ఉద్యోగుల సంఘాలతో

మిగతా 2



## కొత్త ఏఐ 'మిథోస్' కలకలం..

2

- బ్యాంకర్లకు నిర్మలా సీతారామన్ హెచ్చరిక
- 'క్లాడ్ మిథోస్' అనే కొత్త ఏఐ సైబర్ భద్రతకు ముప్పుగా మారిందన్న ఆందోళనలు
- నిర్మలా సీతారామన్ బ్యాంకర్లతో ఉన్నతస్థాయి సమావేశం దశాబ్దాల నాటి లోపాలను సైతం ఏఐ గుర్తించగలదని నిపుణుల హెచ్చరిక
- ముప్పును ఎదుర్కొనేందుకు పటిష్ఠమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని బ్యాంకులకు ఆదేశం

### కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులకు

## హైకోర్టులో భారీ ఊరట

2



2011 మిలియన్ మార్చ్ కేసులను కొట్టివేసిన హైకోర్టు
ట్యాంక్‌బండ్‌పై నాడు నిర్వహించిన మిలియన్ మార్చ్‌లో ఉద్రిక్తత
కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులపై కేసు నమోదు

## ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల బృందం భేటీ..

- లిఖితపూర్వక హామీకి జేఏసీ నేతల డిమాండ్
- సమావేశంలో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్, లక్ష్మణ్
- శంకర్ గౌడ్ మృతిపట్ల మంత్రులు, జేఏసీ నేతల సంతాపం
- 29 అంశాలకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపిన మంత్రులు
- మూడు అంశాలపై అధ్యయనం చేయాలన్న మంత్రులు

2



## పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో విజయం మాదే: అమిత్ షా..

2




**కోల్‌కతా**
పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం బీజేపీదే అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మట్నదటి దశ ఎన్నికల్లో 152 స్థానాలకు గాను బీజేపీ 110కి పైగా సీట్లు

మిగతా 2

## తెలంగాణలో ఐపీఎస్ అధికారుల బదిలీలు

- కీలక నియామకాలు
-తెలంగాణలో ఐపీఎస్ అధికారుల బదిలీలు: కీలక నియామకాలు




వివరాలు 2



## వరంగల్ ముత్తోజిపేటలో బండి సంజయ్ వర్సెస్ పోలీసులు

వివరాలు 2

## క్రికెట్‌లో ఉన్నట్లు రోడ్డుపై 'డీఆర్ఎస్' సిస్టం ఉండదు


- మీ వికెట్ మీరు పారేసుకుంటే శాశ్వతంగా పైకి పోతారన్న సజ్జనార్
- యమధర్మరాజు వద్ద డెత్ రివ్యూ సిస్టం ఉండదని వ్యాఖ్య
- క్రికెట్ అభిమానం ఉండొచ్చు.. వెర్రిపిచ్చి మాత్రం ఉండవద్దని సూచన



2

## ఇది నాకు కూడా కొత్తగానే ఉంది: సీఎం చంద్రబాబు

### టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్‌ల శిక్షణ శిబిరానికి హాజరైన పార్టీ అధినేత చంద్రబాబు



టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన క్లస్టర్ ఇంఛార్జ్‌ల శిక్షణా తరగతుల్లో భాగంగా ఏర్పాటు చేసిన 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమకాలీన రాజకీయాలపై పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు. వైసీపీని ఒక 'కిల్లర్ పార్టీ'గా అభివర్ణించిన చంద్రబాబు, ఆ పార్టీ ఆలోచనా విధానాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ కౌంటర్ ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసీపీ అధికారంలో లేకపోయినా వారి అరాచకాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఇటీవల కడపలో జరిగిన దస్తగిరి హత్య, ఎమ్మెల్సీ అనంతబాబు వ్యవహారం వంటి ఘటనలను ఉదాహరణలుగా చూపించారు. "కడపలో ప్రభుత్వ భూముల పంపకాల్లో తేడాలు రావడంతో సొంత పార్టీ కార్యకర్త దస్తగిరినే హత్య చేశారు. డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి కలిసి ఈ దోపిడీకి పాల్పడ్డారు. వాళ్ల మనుషుల్ని వాళ్లే చంపుకుని, ఆ నేరాన్ని మనపై నెట్టే ప్రయత్నం చేస్తారు. ఇలాంటి వాటి పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలి" అని చంద్రబాబు హెచ్చరించారు.

# పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో విజయం మాదే..

(మొదటిపేజీ తరువాయి)

కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ పర్యటనలో ఉన్న ఆయన కోల్‌కతాలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యమన్నారు. రెండో దశలోనూ తామే ఎక్కువ సీట్లు నెగ్గుతామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది బీజేపీనే అంటూ ప్రకటించారు.

మమతా బెనర్జీ, టీఎంసీ ప్రభుత్వానికి ఘోర పరాజయం తప్పదని హోంమంత్రి అమిత్ షా జోస్యం చెప్పారు. అందుకు మట్నదటి దశలో 92.88 శాతం ఓటింగ్ నమోదు కావడమే నిదర్శనమన్నారు. బెంగాల్ ఓటర్లు అభివృద్ధిని ఎంచుకున్నారని తొలి దశ ఎన్నికలతో స్పష్టమైందని చెప్పుకొచ్చారు. బెంగాల్‌లో మార్పు కోసం ప్రజలు ఉత్సాహంగా ఓట్లు వేశారన్నారు. మహిళల రక్షణ బీజేపీ మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. అవినీతిపరులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. బెంగాల్‌లో బీజేపీ, పార్టీ అభ్యర్థులు తమ అంచనాలకు తగినట్లుగా పని చేశారని కితాబిచ్చారు.మరోవైపు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించారంటూ ఎన్నికల సంఘం, స్థానిక పోలీసులు, భద్రతా దళాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. చాలా కాలం తర్వాత ఒక్కరి ప్రాణం కూడా పోకుండా జరిగిన బెంగాల్ ఎన్నికలు ఇవేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. కాగా, ఈనెల 23న పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయి. తమిళనాడులో 234 స్థానాలకు ఒకేసారి పోలింగ్ జరగ్గా.. పశ్చిమ బెంగాల్‌లో మాత్రం తొలి దశలో 152 స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. మిగిలిన 142 స్థానాలకు ఏప్రిల్ 29న పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు వెల్లడిస్తారు.

# క్రికెట్‌లో ఉన్నట్లు రోడ్డుపై ‘డీఆర్‌ఎస్’ సిస్టం ఉండదు

**హైదరాబాద్, ధర్మఘంట ఏప్రిల్ 24 న్యూస్ డెస్క్:**
రోడ్డు మీద నిర్లక్ష్యంగా డ్రైవ్ చేస్తూ మీ వికెట్ పారేసుకుంటే మీరు పర్మినెంట్‌గా పైకి వెళతారని, క్రికెట్‌లో ఉన్నట్లు డీఆర్‌ఎస్ సిస్టం ఉండదని హైదరాబాద్ సీపీ సజ్జనార్ చమత్కరించారు. ఈ మేరకు ఆయన ‘ఎక్స్’ వేదికగా ట్వీట్ చేశారు. “మీరు చూసే ఐపీఎల్ (ఇండియన్ ప్రీమియర్ లీగ్)లో డీఆర్‌ఎస్ (డెసిషన్ రివ్యూ సిస్టమ్) ఉంటుంది కానీ యమధర్మరాజు వద్ద మాత్రం డీఆర్‌ఎస్ (డెత్ రివ్యూ సిస్టం) ఉండదు” అని పేర్కొన్నారు. క్రికెట్ మైదానంలో వికెట్ పడితే ప్లేయర్ పెవిలియన్‌కి వెళ్తాడని, కానీ రోడ్డు మీద నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ మీ వికెట్ పారేసుకుంటే మాత్రం శాశ్వతంగా పైకి వెళతారని హెచ్చరించారు.

క్రికెట్‌లో అంపైర్ నిర్ణయంపై రివ్యూ అడిగే అవకాశం ఉంటుందని, కానీ రోడ్డు మీద ఇష్టారీతిన డ్రైవింగ్ చేస్తే డీఆర్‌ఎస్ అవకాశం ఉండదని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్‌లో స్కోర్ బోర్డు చూస్తూ మీ జీవితాన్ని ‘జీరో’కి క్లీన్ బౌల్డ్ చేసుకోవద్దని సూచించారు. మీకు మ్యాచ్ ముఖ్యం కావొచ్చు కానీ మీ కోసం ఇంట్లో ఎదురుచూసే మీ కుటుంబానికి మీరు మాత్రమే ముఖ్యమని గుర్తుంచుకోవాలని అన్నారు. క్రికెట్‌పై అభిమానం ఉండటంలో తప్పులేదని, కానీ ప్రాణాలు తీసే వెర్రి పిచ్చి మాత్రం ఉండవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఒక వీడియోను షేర్ చేశారు.

# ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల బృందం భేటీ...

**హైదరాబాద్, ఏప్రిల్ 24 న్యూస్ డెస్క్:**
తెలంగాణలో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన సచివాలయంలో ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల బృందం భేటీ అయింది. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ భేటీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు, ప్రత్యేక సీఎస్ వికాస్ రాజ్ కూడా హాజరయ్యారు.వరంగల్ జిల్లా నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల మంత్రులు, జేఏసీ నేతలు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రులు భరోసా ఇచ్చారు. ఏ కార్మికుడు కూడా ఆవేశంతో అనాలోచిత నిర్ణయం తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలన్నింటిని తక్షణమే అమలు చేయాలని జేఏసీ నేతలు పట్టుబట్టారు.


కార్మికులు లేవనెత్తిన 32 డిమాండ్లలో 29 అంశాలకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రులు తెలిపారు. మిగిలిన మూడు అంశాలపై అధ్యయనం కోసం కొంత సమయం కావాలని అన్నారు. అయితే ఏయే డిమాండ్లు ఎప్పటిలోగా అమలు చేస్తారో లిఖితపూర్వక హామీ ఇవ్వాలని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు.

### శంకర్ గౌడ్ కుటుంబానికి రూ.10 లక్షలు, ఉద్యోగం

ఆత్మహత్య చేసుకున్న డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షల పరిహారం ప్రకటించింది. స్థానిక ఆర్డీవో ఉమారాణి ఆయన మృతదేహానికి ఈరోజు నివాళులర్పించారు. అనంతరం ఈ ప్రకటన చేశారు. పరిహారంతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఆర్టీసీలో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు, నర్సంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వ్యక్తిగతంగా రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు.

# తెలంగాణలో ఐపీఎస్ అధికారుల బదిలీలు

**హైదరాబాద్**
తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగంలో భారీ స్థాయిలో ఐపీఎస్ (ఖ్రూ) అధికారుల బదిలీలు జరిగాయి. పాలనను మరింత వేగవంతం చేయడంతో పాటు, కొత్తగా ఏర్పడుతున్న విభాగాలకు అనుభవజ్ఞులైన అధికారులను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ అధికారులకు కీలక బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో అత్యంత ప్రాధాన్యం కలిగిన హోం శాఖ, కొత్తగా అభివృద్ధి చెందుతున్న ‘ఫ్యూచర్ సిటీ’ కమిషనరేట్ నియామకాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ప్రభుత్వం చేపట్టిన ఈ బదిలీలు పోలీస్ యంత్రాంగంలో కొత్త ఉత్సాహాన్ని నింపనున్నాయి. ముఖ్యంగా హోం శాఖ, విజిలెన్స్ విభాగాల్లో సీనియర్ల నియామకం ద్వారా పాలనలో మరింత పారదర్శకత వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.




**హోం శాఖ ప్రధాన కార్యదర్శిగా శిఖా గోయల్..**
ప్రధాన మార్పుల్లో భాగంగా శిఖా గోయల్‌ను హోం శాఖ ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఇది అత్యంత కీలక పరిపాలనా బాధ్యతగా పరిగణించింది.

**విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్..**
దేవేంద్ర సింగ్ చౌహాన్‌ను విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా నియమించింది. అవినీతి నిరోధక చర్యలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల పర్యవేక్షణ ఆయన బాధ్యతల్లోకి వస్తాయి.

**మల్టీజోన్, ఇంటెలిజెన్స్ విభాగాలు..**
షానవాజ్ ఖాసింను మల్టీజోన్-2 ఐజీపీగా బదిలీ చేసింది. అదే విధంగా కార్తికేయకు ఎస్‌ఐబీ (ఇంటెలిజెన్స్) అదనపు బాధ్యతలు అప్పగించింది. ఇది రాష్ట్ర ఇంటెలిజెన్స్ వ్యవస్థలో కీలక మార్పుగా భావిస్తోంది.

**డ్రగ్స్ కంట్రోల్ విభాగం..**
అవినాశ్ మొహంతిని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డీజీగా నియమించింది. మాదకద్రవ్యాల నియంత్రణ, డ్రగ్స్ రాకెట్‌లపై చర్యలు ఆయన ప్రధాన బాధ్యతగా ఉంటాయి.

**పోలీస్ కమిషనర్ నియామకాలు..**
ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్‌గా తరుణ్ జోషిను నియమించింది. అదే విధంగా బి. సుమతిను మల్కాజిగిరి పోలీస్ కమిషనర్‌గా నియమించింది.

**ఫ్యూచర్ సిటీ కమిషనర్ మార్పు..**
రిటైర్‌మెంట్ నేపథ్యంలో సుధీర్ బాబు స్థానంలో తరుణ్ జోషికి ఫ్యూచర్ సిటీ సీపీగా అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ బదిలీలు తెలంగాణ పోలీసు వ్యవస్థలో పెద్ద స్థాయి పునర్వ్యవస్థీకరణగా కనిపిస్తున్నాయి. కీలక విభాగాల్లో కొత్త అధికారులను నియమించడం ద్వారా పరిపాలనను మరింత సమర్థవంతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో జరిగిన ఈ సీనియర్ ఐపీఎస్ బదిలీలు పోలీసు శాఖలో కొత్త సమీకరణాలను తీసుకువచ్చాయి. కీలక విభాగాల్లో కొత్త నేతృత్వం రావడంతో రాబోయే రోజుల్లో పాలన, భద్రతా వ్యవస్థలో మరింత వేగం వచ్చే అవకాశం ఉంది.

# వరంగల్ ముత్తోజిపేటలో బండి సంజయ్ వర్సెస్ పోలీసులు

**వరంగల్, ఏప్రిల్ 24:** ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ స్వగ్రామం ముత్తోజిపేటలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో శంకర్ గౌడ్ మృతదేహాన్ని నర్సంపేట డిపోకు తీసుకెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ టెన్షన్ వాతావరణం నెలకొంది. విషయం తెలిసిన వెంటనే వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్ ముత్తోజిపేటకు చేరుకుని కేంద్ర మంత్రితో మాట్లాడారు. నర్సంపేట డిపోకు శంకర్ మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు పోలీసులు నిరాకరించారు. దీంతో ముత్తోజిపేటలో పరిస్థితి బండి సంజయ్ వర్సెస్ పోలీసులు అన్నట్టుగా మారింది. శంకర్ గౌడ్ అంత్యక్రియలు నిర్వహించాల్సిన కొడుకు హేమంత్‌ను బీజేపీ నేతలు నర్సంపేట డిపోకు తీసుకెళ్లారు. అయితే శంకర్ గౌడ్ డెడ్ బాడీని తిరిగి కూతురు ఇంటికి తరలించారు పోలీసులు. దీంతో ఆర్టీసీ డ్రైవర్ అంత్యక్రియలపై సస్పెన్స్ కొనసాగుతోంది. ఎట్టిపరిస్థితుల్లో శంకర్ మృతదేహాన్ని డిపోకు తరలించాలని బండి సంజయ్ పట్టుబడుతుండగా.. అనుమతి లేదని పోలీసులు తేల్చి చెబుతున్నారు. దీంతో 365 జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. అంతకుముందు భారీ కాన్వాయ్‌తో బండి సంజయ్, బీజేపీ శ్రేణులు ముత్తోజిపేటకు చేరుకున్నారు. శంకర్ గౌడ్ మృతదేహానికి కేంద్ర మంత్రి నివాళులర్పించారు. బండి సంజయ్ రాక సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు.

### ప్రభుత్వంపై బండి సంజయ్ సీరియస్

ఆర్టీసీ డ్రైవర్ శంకర్ మృతదేహాన్ని డిపోకు తీసుకెళ్లనీయకపోవడం దారుణమని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వమే లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ క్రియేట్ చేస్తోందని ఆరోపించారు. మానవతా విలువలు లేకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. సంప్రదాయాలను విస్మరిస్తోందని అన్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ నేతలు ఆర్టీసీ కార్మికుల దగ్గరకు వెళ్లి రాజకీయం చేయలేదా అని ప్రశ్నించారు. శంకర్ గౌడ్ మృతదేహాన్ని డిపో వరకు తీసుకెళ్లనివ్వకపోతే రేపటి వరకూ బాడీ ఇక్కడే ఉంటుందని స్పష్టం చేశారు. కేవలం కుటుంబ సభ్యులకైనా మృతదేహాన్ని డిపోకు తీసుకెళ్లే అవకాశం కల్పించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# చర్చలతోనే పరిష్కారం.. ప్రాణాలు తీసుకోవద్దు

**హైదరాబాద్, ఏప్రిల్ 24 న్యూస్ డెస్క్:**
ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతిపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సచివాలయంలో మంత్రుల బృందంతో కలిసి జేఏసీ నేతలతో భేటీ అయిన ఆయన, సమస్యలు ఎంత క్లిష్టమైనా చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని, ప్రాణాలు తీసుకోవడం సరైన నిర్ణయం కాదని హితవు పలికారు. ఇది మనందరి ‘ప్రజా ప్రభుత్వం’ అని, ఎవరినీ శత్రువులుగా చూసే స్వభావం తమకు లేదని స్పష్టం చేశారు.గత పదేళ్లలో ఆర్టీసీ చిన్నాభిన్నమైందని, అప్పట్లో కార్మికుల పట్ల పాలకులు కఠినంగా వ్యవహరించారని అన్నారు. తాము అలా చేయబోమని భరోసా ఇచ్చారు. వివిధ రాష్ట్రాల ఎన్నికల ప్రచారం, ఇతర ప్రభుత్వ పనుల వల్ల తాము బిజీగా ఉన్న సమయంలో అకస్మాత్తుగా సమ్మె నిర్ణయం తీసుకోవడం వల్లే శంకర్ గౌడ్ ను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీని బలోపేతం చేసి, కార్మికుల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# మంత్రులు, ఎమ్మెల్యేల జీతాల్లో కోత..

**హైదరాబాద్, ఏప్రిల్ 24 న్యూస్ డెస్క్:**
చర్చించి పక్కా ప్రణాళికను సిద్ధం చేయనుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కొంత ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ, మంత్రులు, ఎమ్మెల్యేల జీతాల్లో 50 శాతం నిలుపుదల చేసి ఆ నిధులను బకాయిల చెల్లింపునకు సర్దుబాటు చేయాలన్న ప్రతిపాదనకు మంత్రులంతా ఏకగ్రీవంగా తమ ఆమోదం తెలిపారు.గురువారం జరిగిన కేబినెట్ భేటీ అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. 2014కు ముందు ఉద్యోగులు రిటైర్ అయిన నెల రోజుల్లోనే అన్ని ప్రయోజనాలు అందేవని, కానీ కేసీఆర్ హయాంలో వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారని ఆరోపించారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు ఒక్క రూపాయి కూడా బకాయి లేదని, ఇప్పుడు రూ.6,200 కోట్ల భారాన్ని తమ ప్రభుత్వం బాధ్యతగా స్వీకరిస్తోందని స్పష్టం చేశారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి కుటుంబాలు పడుతున్న ఆవేదనపై కేబినెట్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిందని ఆయన వివరించారు.బకాయిల చెల్లింపు షెడ్యూల్‌పై పూర్తి స్థాయి స్పష్టత కోసం వచ్చే నెల 4వ తేదీన మరోసారి మంత్రివర్గం సమావేశం కానుంది. ఇకపై రిటైర్డ్ ఉద్యోగులు సచివాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకే నిధులు జమ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వం తెలిపింది.

# కొత్త ఏఐ ‘మిథోస్’ కలకలం..

**ఢిల్లీ, ఏప్రిల్ 24 న్యూస్ డెస్క్:**
“క్లాడ్ మిథోస్” అనే అత్యంత శక్తిమంతమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ మోడల్ వల్ల భారత బ్యాంకింగ్ రంగానికి పొంచి ఉన్న సైబర్ ముప్పుపై కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం వివిధ బ్యాంకుల అధిపతులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కూడా పాల్గొన్నారు. ఆంత్రోపిక్ అనే ఏఐ స్టార్టప్ అభివృద్ధి చేసిన ‘క్లాడ్ మిథోస్’ సైబర్ భద్రత విషయంలో అత్యంత అధునాతనమైనదిగా పేరుపొందింది. మనుషులు గుర్తించడంలో విఫలమైన వేలాది సైబర్ భద్రతా లోపాలను ఇది కనుగొన్నట్లు సమాచారం. కొన్ని ఆపరేటింగ్ సిస్టమ్స్‌లో 27 ఏళ్లుగా ఉన్న లోపాలను కూడా ఇది బయటపెట్టింది. అందుకే దీన్ని సాధారణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేదు. ఒకవేళ ఇది చెడు ఉద్దేశాలున్న వారి చేతికి చిక్కితే, అధునాతన హ్యాకింగ్ సామర్థ్యాలు పొందినట్లేనని ఆంత్రోపిక్ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో కొందరు అనధికారికంగా ఏఐని యాక్సెస్ చేశారన్న వార్తలు ఆందోళన రేపుతున్నాయి. ఈ ముప్పు అసాధారణమైనదని, బ్యాంకులు, ఆర్థిక సంస్థల మధ్య అత్యంత జాగరూకత, సమన్వయం అవసరమని ఆర్థిక మంత్రిత్వ శాఖ ‘ఎక్స్’ వేదికగా పేర్కొంది. బ్యాంకులు తమ ఐటీ వ్యవస్థలను పటిష్ఠం చేసుకోవాలని, వినియోగదారుల డేటాను కాపాడేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని నిర్మలా సీతారామన్ ఆదేశించారు. ముప్పును నిజ సమయంలో గుర్తించి, దాని వివరాలను బ్యాంకులు, ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (CERT-In) వంటి సంస్థల మధ్య పంచుకోవడానికి ఒక బలమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. తక్షణమే స్పందించేందుకు వీలుగా ఒక సమన్వయ సంస్థాగత యంత్రాంగాన్ని అభివృద్ధి చేయాలని ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (IBA)కు మంత్రి సూచించారు.కేవలం భారత్‌లోనే కాకుండా, అమెరికా ప్రభుత్వం కూడా ‘మిథోస్’ ముప్పుపై వాల్‌స్ట్రీట్ బ్యాంకులతో చర్చలు జరుపుతోంది. మరోవైపు, ఏఐ వల్ల భారత ఆర్థిక రంగానికి ఎంత మేరకు ప్రమాదం ఉందనే అంశంపై ఆర్థిక మంత్రిత్వ శాఖ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధ్యయనం చేస్తున్నాయి.

# కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులకు హైకోర్టులో భారీ ఊరట

**హైదరాబాద్, ఏప్రిల్ 24 న్యూస్ డెస్క్:**
మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావులకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. 2011లో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన మిలియన్ మార్చ్‌కు సంబంధించి నమోదైన కేసులను హైకోర్టు కొట్టివేసింది.నాడు ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన మిలియన్ మార్చ్‌లో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను నిందితులుగా చేర్చారు. ఈ కేసులో వీరికి ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. వాదనలు విన్న న్యాయస్థానం వారిపై నమోదైన కేసులను కొట్టివేసింది.

## గ్రామ స్థాయిలో ప్రజా భాగస్వామ్యశీ కోసమే గ్రామసభ.

-సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్.

**బయ్యారం,ప్రభాతవార్త, ఏప్రిల్ 24.**

బయ్యారం మండలం సింగారం గ్రామంలో గ్రామసభను సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జరిగిన ఈ గ్రామసభలో సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై చర్చించి,లబ్ధిదారుల అభిప్రాయాలు సేకరించి,గ్రామాభివృద్ధి అవసరాలను గుర్తించి, సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.గ్రామ స్థాయిలో ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించడమే గ్రామసభల ముఖ్య ఉద్దేశ్యమని సర్పంచ్ సరస్వతి రాందాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి రమాదేవి,వార్డు సభ్యులు చూంచు అనిల్ కుమార్,చెరుకుపల్లి మనీషా,బాధవత్ లల్యా నాయక్, గుగులోత్ భద్రు నాయక్,బానోత్ సరిత,సపవత్ అనిత రాందాస్,గ్రామ నాయకులు చాట్ల వెంకన్న,చెరుకుపల్లి రవి,సంతోష్,సురేష్,మహేష్,శ్రీను, వంశీ,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయిలో ప్రజా భాగస్వామ్యశీ కోసమే గ్రామసభ.



-సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్.

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్, ఏప్రిల్ 24.**

బయ్యారం మండలం సింగారం గ్రామంలో గ్రామసభను సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జరిగిన ఈ గ్రామసభలో సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై చర్చించి,లబ్ధిదారుల అభిప్రాయాలు సేకరించి,గ్రామాభివృద్ధి అవసరాలను గుర్తించి, సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.గ్రామ స్థాయిలో ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించడమే గ్రామసభల ముఖ్య ఉద్దేశ్యమని సర్పంచ్ సరస్వతి రాందాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి రమాదేవి,వార్డు సభ్యులు చూంచు అనిల్ కుమార్,చెరుకుపల్లి మనీషా,బాధవత్ లల్యా నాయక్, గుగులోత్ భద్రు నాయక్,బానోత్ సరిత,సపవత్ అనిత రాందాస్,గ్రామ నాయకులు చాట్ల వెంకన్న,చెరుకుపల్లి రవి,సంతోష్,సురేష్,మహేష్,శ్రీను, వంశీ,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతలో ప్రజా భాగస్వామ్యం అవసరం.



-సర్పంచ్ శాంతి కిషన్ నాయక్.

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 24.**

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా బయ్యారం మేజర్ గ్రామపంచాయతీలో శుక్రవారం సర్పంచ్ గుగులోత్ శాంతికిషన్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.ఈ సమావేశంలో పరిశుభ్రత,పారిశుధ్యంపై చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శాంతి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటిని,వీధిని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహారించాలన్నారు.చెత్తను రోడ్లపై వెయ్యకుండా,చెత్తను తడి చెత్త,పొడి చెత్త వేరు చేసి పంచాయతీ వాహనంలో వెయ్యాలని కోరారు.

గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కోసం ప్రతిఒక్కరు

గ్రామ సభలకు క్రమం తప్పకుండా హాజరు కావాలన్నారు.ప్రజలందరు ఇంటి పన్నులు సక్రమంగా చెల్లించాలని,నీటిని పొదుపుగా వాడాలని,గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములమవడానికి గ్రామసభలో పంచాయతీ సెక్రటరీ రాంబాబు ప్రజల చేత ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉమా, పెద్దినేని వెంకటేశ్వరరావు,నాయిని శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు,పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# కల్లూరు మండలశీ గోకవరం(ఎర్ర బంజర)లో ధాన్యం కొనుగోలు కోసం,గ్రామ సర్పంచ్ శీను నిరాహార దీక్ష

**- అధికారులు దిగొచ్చేంత వరకు నిరాహార దీక్ష చేపడతామని గోకవరం(ఎర్ర బంజర) గ్రామ సర్పంచ్ గూగులోతు శ్రీను**

**కల్లూరు ఏప్రిల్ 24 ప్రజావేదిక న్యూస్ ప్రతినిధి**

కల్లూరు మండల పరిధిలో గోకవరం సర్పంచ్ గూగులోతు శ్రీను ఆధ్వర్యం లోధాన్యం కొనుగోలు చేయడం లేదని, ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 రోజులుక్రితం పేరుకి ధాన్యం కొనుగోలు యాడ్ ప్రారంభించారు.కానీ ఇప్పటివరకు గింజ ఒడ్లు కూడా కాటావేయలేదని, పండించిన ధాన్యాని ఆరబెట్టి 20రోజులు గడుస్తున్న అధికారులుగాని ఏవో గాని, పై అధికారులు గాని ఎవరు పట్టించు కోవట్లేదు,అసలే భగభగ మండే ఎండలు సైతం లెక్క చేయకుండా,వడదెబ్బకు గురి అవుతున్న కాని రైతులు బాధలు పట్టించుకునే నాధుడు ఎవరు,అద్దెకి తెచ్చిన పట్టాలు,అద్దెకట్టే పరిస్థితిలలో రైతులు లేరుని. గ్రామ సర్పంచ్ గుగులోత్ శ్రీను రైతులకు న్యాయంచేయాలని సొసైటీ యాడ్ దగ్గర నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. ఇదేవిధంగా మండలం మొత్తం ఇదే పరిస్థితి నెలకొన్నది. నన్ను చూసి నాకు మద్దతు తెలిపేందుకు చుట్టుపక్కల




గ్రామాల నుంచి చాలా మంది రైతులు ముందుకు వస్తున్నారు. దయచేసి రైతులకు న్యాయం చేసే వరకు మాపోరాటం ఆగదు,సంబంధితఅధికారులు ఏఓ,మరియుపై అధికారులు స్పందించడం లేదుకనుక రైతుల పక్షాన రైతుల కోసం పోరాటం చేస్తామని, ధాన్యం కొనుగోలు చేసేంత వరకు నిరాహార దీక్ష చేస్తామని రైతులందరికీ హామీ ఇచ్చారు.

# పలు శుభకార్యములలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్

**తల్లాడ, ఏప్రిల్ 24, ప్రజా వేదిక న్యూస్ ప్రతినిధి.**

తల్లాడ మండలం పాత మిట్టపల్లి గ్రామంలో దంతాల సత్యం నిర్మల దంపతుల కుమారుడు వంశీకృష్ణ-నాగమల్లేశ్వరి వివాహ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి దీవించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. మరియు అదే గ్రామానికి చెందిన షేక్ మీర్జా పాషా నజీమా దంపతుల నూతన ఇందిరమ్మ ఇల్లును పరిశీలించి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాత మిట్టపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం



జరిగింది.

# ఆర్టీసి కార్మికుల సమ్మెకు ఐఎఫ్ టీయు సంపూర్ణ మద్దతు.

**-ఐఎఫ్ టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్కే.మదార్.**

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 24**

గత మూడు రోజులుగా ఆర్టీసి కార్మికులు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్టీసి కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్కే.మదార్ డిమాండ్ చేశారు.ఆర్టీసి కార్మికులు సమ్మెకు ముందుగా 41రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని వినతి పత్రం ఇచ్చారు.అయినా ప్రభుత్వం ఏమి పట్టనట్టుగా వ్యవహరించింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్టీసి ని ప్రభుత్వం లో విలీనం చేస్తామని, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని వాగ్దానం చేసింది.కానీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా ఇచ్చిన



హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుదన్నారు.

గత ప్రభుత్వ హయాంలో కూడా కార్మికులు 50 రోజులకు పైగా సమ్మె చేశారు.అయినా ఆనాటి ప్రభుత్వం సమస్యలను పరిష్కరించుకుండా కార్మికులపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి అనేకమంది కార్మికుల పైన తప్పుడు కేసులు పెట్టింది.నర్సంపేట డిపోలో డ్రైవర్ గా ఉద్యోగం చేస్తున్న శంకర్ గౌడ్ ది ఆత్మ హత్య కాదు ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే అన్నారు.నర్సంపేట డిపోలో డ్రైవర్ గా ఉద్యోగం చేస్తున్న శంకర్ గౌడ్ తన ఒంటిపై పెట్రోల్ పోసుకొని అందరూ చూస్తుండగా నిప్పంటించుకుని మరణించాడు.

ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించి ఉంటే శంకర్ గౌడ్ మరణించేవాడు కాదు.శంకర్ గౌడ్ మరణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి తన కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించి వారి కుటుంబం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఐఎఫ్ టీయు రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని మాదార్ అన్నారు.ఆర్టీసి కార్మికులు చేస్తున్న సమ్మెకు ఐఎఫ్ టీయు రాష్ట్ర కమిటీ పూర్తి మద్దతు ఇస్తుందని మదార్ అన్నారు.ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి ఆర్టీసి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా పెద్దరామిరెడ్డి వర్ధంతి వేడుకలు



**అనంతగిరి ఏప్రిల్ 24 ప్రజా వేదిక ప్రతినిధి**

మండల పరిధిలోని చనుపల్లి గ్రామంలో ముస్కు పెద్ద రామిరెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ నల్లా భూపాల్ రెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా రామిరెడ్డి గ్రామానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన జీవితం మొత్తం ప్రజల సేవకే అంకితం అయిందనీ గ్రామ అభివృద్ధి కోసం రోడ్లు నిర్మించడం, విద్యుత్ సదుపాయాలు మెరుగుపరచడం, తాగునీటి సమస్యలను పరిష్కరించడం వంటి అనేక ముఖ్యమైన పనులను ఆయన ముందుండి చేశారని కొనియాడారు

, యువతకు మార్గదర్శకుడిగా ఉండి, గ్రామంలో ఐక్యతను పెంపొందించడానికి ఎంతో కృషి చేశారు. ఆయన చూపిన మార్గంలోనే ముందుకు సాగుతూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఈ సంకల్పించారు గ్రామ ప్రజలు, పెద్దలు అందరూ హాజరై ఆయనకు నివాళులు అర్పించారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మొక్కజొన్న చేను దగ్ధం.



**బయ్యారం,ప్రభాతవార్త,ఏప్రిల్ 24.**

బయ్యారం మండలంలోని కోయగూడెం పంచాయతీ పరిధిలో చేతి వచ్చే దశలో మొక్కజొన్న పంట గురువారం సాయంత్రం గాలి దుమారానికి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైనట్లు సర్పంచ్ లింగ నాయక్ శుక్రవారం తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం కోసం పూసం నాగేందర్ బాబు నాలుగు ఎకరాలు,పూసమ్ లక్ష్మయ్య,పూసం ఎర్రయ్య,భూక్య పెద్ద నరసింహ మొక్కజొన్న పంట పొలాల్లో కంకులు విరిసి పొలంలో ఉండగా గురువారం ఒక్కసారిగా వచ్చిన ఈదురుగాలికి పక్కనే ఉన్న విద్యుత్ తీగలు ఒకదానికొకటి తగిలి షార్ట్ సర్క్యూట్ అవ్వడంతో నిప్పురవ్వలు మొక్కజొన్న పంటపై పడి సుమారు ఆరు ఎకరాలలో సుమారు లక్ష అరవై వేల విలువైన మొక్కజొన్న పంట దగ్ధమైనట్లు బాధితులు తెలిపారు.దగ్ధమైన పంట పొలాలను వ్యవసాయ అధికారి ఫయాజ్ పరిశీలించారు.ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం వచ్చే విధంగా కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు.

## విద్యుత్ ఘాతంతో ఆవు మృతి

అనంతగిరి ఏప్రిల్ 24
ప్రజా వేదిక ప్రతినిధి



మండల పరిధిలోని వసంతాపురం ఆవాస గ్రామమైన తెల్లబండతండ లో విద్యుత్ షాక్ తో ఆవు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తెల్లబండ తండ గ్రామానికి చెందిన భూక్య సీతారాములు కు చెందిన పశువులు మేత కొరకు అడవికి వెళ్ళగా పెద్ద కాలవ సమీపంలో ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఆవు మేత మేస్తూ విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు విలువ లక్ష రూపాయలు పైగా ఉంటుందని స్థానికులు అంటున్నారు ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ రక్షణ కవచనాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను స్థానికులు కోరుతున్నారు

## ఖమ్మం జిల్లాలో అక్రిడిటేషన్ కమిటీని వెంటనే ప్రకటించాలి

**-అర్హులైన జర్నలిస్టులకు**
**అక్రిడిటే షన్ కార్డులు మంజూరు చేయాలి**
**-- తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ టీజేఏ**
**ఖమ్మం జిల్లా అధ్యక్షులు జి. నాగ స్వామి**

ఖమ్మం ఏప్రిల్ 24 ప్రజా వేదిక న్యూస్ :

ఖమ్మం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అక్రిడిటేషన్ కమిటీని తక్షణమే ప్రకటించి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జి. నాగ స్వామి ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మంలో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లో అక్రిడిటేషన్ కమిటీల ఏర్పాటు పూర్తి కావడంతో పాటు తొలి సమావేశాలు కూడా నిర్వహించబడుతున్నాయని ఖమ్మం జిల్లాలో మాత్రం ఇప్పటికీ కమిటీ ప్రకటించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులు అక్రిడిటేషన్ కార్డుల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నారని కమిటీ ఆలస్యంతో జర్నలిస్టులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి అక్రిడిటేషన్ కమిటీని ప్రకటించి, కార్డుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన కోరారు.

ఖమ్మం జిల్లాలో ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యం తగదని జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని జి. నాగ స్వామి స్పష్టం చేశారు.

## కల్లూరు మున్సిపాలిటీ పడమటి లోకారం లో నూతన గృహప్రవేశ కార్యక్రమం



**-పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చిన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం**

కల్లూరు ఏప్రిల్ 24 ప్రజావేదిక న్యూస్ ప్రతినిధి

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో గల పడమటి లోకవరం గ్రామంలో సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు రావూరి నాగరాజు దంపతుల నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కళ్యాణపు పెద్ద వెంకటేశ్వరరావు మరియు వారి సతీమణి కళ్యాణపు కృష్ణకుమారి వెంకటరెడ్డి పుచకాయల శ్రీనివాసరావు మరియు రావి హరిక్రిష్ణ మరియు కోలా నరసింహా రావు బస్విరెడ్డి బెల్లంకొండ రామకృష్ణ మరియు అద్దంకి భాస్కరరావు మరియు తుమ్మలపల్లి వెంగళరావు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో పేదల సంక్షేమమే ద్యాయంగా ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ కీ దక్కుతుంది అని ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇంకా ఎన్నో ప్రభుత్వ సంక్షేమాలు మన గ్రామానికి తీసుకువచ్చే బాధ్యత నాది ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆ గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలుపుతూ, ఎంతోఆనందం వ్యక్తం చేశారు.

## మండల ఓటర్లు మాప్పింగ్ ప్రక్రియను వినియోగించుకోండి.

**-తాహాశీల్దార్ నాగరాజు.**

బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 24.



బయ్యారం మండల ప్రజలు భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమములో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి స్నేహ శబరిష ఆదేశానుసరం మండలంలోని ఓటర్లు మీరు 2002 సంవత్సరములో ఏ ప్రాంతములో నివాసము ఉండి, ఓటు నమోదు చేసుకున్నారో దానికి సంబందించి 2002 సంవత్సరములో ఉన్న నియోజక వర్గం నెంబర్,పోలింగ్ కేంద్రం నెంబర్,క్రమ సంఖ్యను ప్రస్తుతం నివాసము ఉన్న ప్రాంతములో ఓటర్ మాప్పింగ్ చేసుకొనుటకు వివరములను తీసుకొని సంబందిత బూత్ స్థాయి అధికారిని సంప్రదించి వెంటనే ఓటర్ మాప్పింగ్ ప్రక్రియను పూర్తి చేయవలసినదిగా మండల తహసీల్దార్ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు తక్షణమే ఇవ్వాలి

**-బీఎస్పీ మండల**
**ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు**

నేలకొండపల్లి, ఏప్రిల్ 24. ప్రజా వేదిక న్యూస్ :



నేలకొండపల్లి మండల పరిధిలో పనిచేస్తున్నటువంటి వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు, ఇండ్లును తక్షణమే ప్రభుత్వం మంజూరు చేయాలని బిఎస్పి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు డిమాండ్ చేశారు. జీతభత్యం లేని విధులు నిర్వహిస్తూ ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా అహర్నిశలు కృషి చేస్తున్న విలేకరుల పాత్ర ఈ సమాజంలో ఎంతో ఘనీయమైనదని కొనియాడారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా విలేకరులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇస్తాము అన్న మాట నీటి మూట లాగా మిగిలి పోయిందన్నారు. సమాజంలో విలేకరిగా బాధ్యతగా పనిచేస్తున్న వారికి వారి వారి సంస్థల నుండి జీతభత్యాలు కూడా ఏమీ లేకపోగా కనీసం ప్రభుత్వం నుండి ఏదో సహాయం అందుతుందన్న ఆశ కూడా అందనిద్రాక్ష పుల్లన అన్నచందంగా మారిందన్నారు. ఎంతో మంది జర్నలిస్టులు కుటుంబాలను పనంగా పెట్టి జర్నలిస్టు వృత్తిలో కొన సాగుతున్నారని, అటువంటి జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి ఏ రకమైన చేయూత లేక వారి పరిస్థితి దయనీయంగా,శ్రీ మారిందని వారికి తక్షణమే ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని, కనీసం వారికి నిలువ నీడ కోసం జర్నలిస్టుల కుటుంబాలకు భరోసగా కనీస నివాసం కోసం ఇండ్ల స్థలాలు ఇండ్లును తక్షణమే మంజూరి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి డిప్యూటీ తహసీల్దార్ కనకం నరసింహారావు యాదవ్ కి బిఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు వినతిపత్రం అందజేశారు

## అమరజీవి, స్వాతంత్ర్య సమరయోధులు చావా సంగయ్య,కి ఘన నివాళి.

**భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు నున్నా రవికుమార్**

నేలకొండపల్లి
ఏప్రిల్ 24 ప్రజా వేదిక న్యూస్



నేలకొండపల్లి మండలం మూటపురం గ్రామం.

ప్రముఖ స్వతంత్ర సమరయోధులు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి, దేశ స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిన మహోన్నత వ్యక్తి, చావా సంగయ్య (104) నిన్న తుదిశ్వాస విడవడం పట్ల భారతీయ జనతా పార్టీ పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్ మరియు గ్రామ సర్పంచ్ ఏలూరు రామారావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శతాధిక వయస్సులో ఆయన మరణం మా ప్రాంతానికి తీరని లోటు. రెండు నెలల క్రితం వారి భార్య శేషమ్మ మరణించడం జరిగింది వారికి ముగ్గురు కుమారులు ఇద్దరు కుమార్తెలు నేడు మూటపురం గ్రామంలో నిర్వహించిన అంతిమ యాత్రలో గ్రామ పెద్దలు ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: 104 ఏళ్ల సుదీర్ఘ జీవితంలో ఆయన కడవరకు పాటించిన క్రమశిక్షణ, నిరాడంబరత అందరికీ ఆదర్శప్రాయం. నాటి స్వాతంత్ర్య పోరాటంలో ఆయన అందించిన సేవలు, పడ్డ కష్టాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం.గ్రామ పెద్దలు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు బిక్కసాని రామ్మోహన్ , దేవవరపు నరసింహారావు, గ్రామ వార్డు సభ్యులు కట్టా అప్పారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లినేని వెంకటేశ్వర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బెల్లం పుల్లయ్య , ఏలూరు రంగారావు, చావా కోటేశ్వరరావు, ఏలూరు కోటేశ్వరావు, చావా రమేష్, ఇంటూరి అశోక్, మందుల లక్ష్మయ్య, బెల్లం కృష్ణమూర్తి, భాగం శ్రీనివాసరావు స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు

## సీతానగరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశానికి హాజరైన పైడిపల్లి కిషోర్.

బోనకల్ ఏప్రిల్ 24 ప్రజావేదిక ప్రతినిధి (తెల్లబోయిన సుమన్)

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క సిఫార్సులతో ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు నల్లమోతు తిరుపతిరావు పద్మ దంపతులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న మా కళ డిప్యూటీ భట్టి విక్రమార్క దయవల్ల ఇన్ని రోజులకి మా కాల నెరవేరినందుకు ఎంతో ధన్యవాదాలు తెలుపుతున్నాము. నూతన గృహప్రవేశానికి హాజరై వారికి అభినందనలు తెలియజేసిన మధిర నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీ కర్నాటి రామకోటేశ్వరరావు మరియు తెలంగాణ పిసిసి సభ్యులు శ్రీ పైడిపల్లి కిషోర్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బోనకల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మారుపల్లి ప్రేమ్ కుమార్ మరియు క్లస్టర్ ఇంచార్జ్ చేబ్రోలు వెంకటేశ్వర్లు సీతానగరం సర్పంచ్ కొమ్ముగిరి బిక్షం. మాజీ ఉపసర్పంచ్ మేకల శరత్ గ్రామ శాఖ అధ్యక్షులు గోవిందరావు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ



నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ లబ్ధిదారులు మొదలైన వారు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లి బంకులో పెట్రోల్ డీజిల్ అధిక రేట్ల కోసం బయటకి తరలిస్తున్న యాజమాన్యం.



బోనకల్ ఏప్రిల్ 24 ప్రజావేదిక ప్రతినిధి:

బోనకల్ మండలం బ్రహ్మనపల్లి దగ్గర ఉన్న నయారా పెట్రోల్ బంక్ లో స్టాక్ బోర్డు పెట్టకుండా డీజీల్ పెట్రోల్ వాహనాలకు కోట్టకుండా లేదు అని చేప్పి పంపిస్తున్నారు డ్రములు బాటిల్ తేచ్చిన వారికి ఓనర్ తో మాట్లాడి ఎక్కువ రెట్లు ఎక్కువ డబ్బులకు అమ్ముకుంటున్నారు ఇలా పెట్రోల్ డీజిల్ ధరలు నియంత్రణ లేకుండా అమ్ముకోవడం వల్లన ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే ఈ బంకుపై కఠిన చర్యలు చర్యలు తీసుకోవాలని వాహనదారులు అందుబాటులో డీజిల్ పెట్రోల్ తీసుకురావాలని కోరుతున్నారు.

## తల్లిదండ్రులకు పాదాభిషేకం చేసిన మధిర బీసీ హాస్టల్ విద్యార్థులు.

బోనకల్ ఏప్రిల్ 24 ప్రజా వేదిక
ప్రతినిధి (తెల్లబోయిన సుమన్):

మధిర పట్టణంలోని బీసీ హాస్టల్ లోని 99 ప్రజా పాలనలో ప్రగతి ప్రమాళిక సంక్షేమ వారాల్లో భాగంగా పేరెంట్స్ కమిటీ మీటింగ్లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ద్వారా అందజేస్తున్న సౌకర్యాలు సదుపాయాలు గురించి విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించారు. వివిధ రంగాల్లో ప్రతిభను కనబరిచి విద్యార్థులు వారి తల్లిదండ్రుల పాదాభిషేకం చేయించి తల్లిదండ్రులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ హెచ్ఎం విజయశ్రీ మేడం, హెచ్ఎం సిపిఎస్ రవి, హాస్టల్ వెల్ఫే సిబ్బంది కళావతి ఎల్ రాంబాబు విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులకు పాదాభిషేకం చేసిన మధిర బీసీ హాస్టల్ విద్యార్థులు.



**బోనకల్ ఏప్రిల్ 24 ప్రజా వేదిక ప్రతినిధి (తెల్లబోయిన సుమన్)**

మధిర పట్టణంలోని బీసీ హాస్టల్ లోని 99 ప్రజా పాలనలో ప్రగతి ప్రమాళిక సంక్షేమ వారాల్లో భాగంగా పేరెంట్స్ కమిటీ మీటింగ్లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ద్వారా అందజేస్తున్న సౌకర్యాలు సదుపాయాలు గురించి విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించారు.వివిధ రంగాల్లో ప్రతిభను కనబరిచి విద్యార్థులు వారి తల్లిదండ్రుల పాదాభిషేకం చేయించి తల్లిదండ్రులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ హెచ్ఎం విజయశ్రీ మేడం, హెచ్ఎం సిపిఎస్ రవి, హాస్టల్ వెల్ఫే సిబ్బంది కళావతి ఎల్ రాంబాబు విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో రెండు జివాలు మృతి.

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 24.**



మండలంలోని గౌరారం పంచాయతీ పరిధిలో గౌరారం నుండి వినోభనగరం నకు వెళ్లే 11 కెవి విద్యుత్ లైన్, ట్రాన్స్ఫార్మర్ కు వెళ్లే స్తంబాల పక్కనే సపోర్టు వైర్లకు విద్యుత్ రావడంతో అటువైపుగా మేతకు వెళ్లిన గొల్ల కురుమ కాపరి శ్రీపతి రామళ్లు చెందిన జివాలు శుక్రవారం విద్యుత్ షాక్ తో మేక,గొర్రె పోతు పిల్ల రెండు మృతి చెందినట్లు తెలిపారు.దీనితో జీవాల కాపర్ కి 20 వేల రూపాయల నష్టం వాటిల్లినట్లు తెలిపారు.ఒకవేల ఆదమరిచి మనుషులు పట్టుకుంటే ప్రమాదానికి మృత్యువాత పడే వారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు జీవాల కాపర్లు ఆరోపిస్తున్నారు.

## భారత జన గణ 2027 సర్వేలో ప్రతి ఒక్కరు శిక్షణ తరగతులు పాల్గొనాలి - కల్లూరు తాసిల్దార్ బ్రహ్మేశ్వర రావు



**కల్లూరు ఏప్రిల్ 24 ప్రజావేదిక న్యూస్ ప్రతినిధి :**

కల్లూరు మండలంలో 2011 తర్వాత 2026- 2027 జన గణ శిక్షణ తరగతులు... మే 11 నుండి కల్లూరు మండల వ్యాప్తంగా భారత జన గణ సమగ్ర సర్వే...

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మే 11 నుండి భారత జన గణ2026-2027 కల్లూరు మండల వ్యాప్తంగా జనాభా లెక్కలు సమగ్ర సర్వే నిర్వహిస్తున్నామని కల్లూరు తాసిల్దార్ బ్రహ్మేశ్వరరావు అన్నారు. శుక్రవారం కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారత జనగణ సమగ్ర సర్వే శిక్షణ కార్యక్రమాన్ని తాసిల్దార్ బ్రహ్మేశ్వరరావు ప్రారంభించారు మూడు విడుదల వారీగా సూపర్వైజర్లు, ట్రైనర్స్ టెక్నికల్ అసిస్టెంట్లతో మూడు భాగాలుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారని ఈ కార్యక్రమంలో కేటాయించిన వారు శిక్షణ తరగతులకు హాజరయ్యి మే 11న నుండి నెల రోజులపాటు జరిగే భారత జన గణ సమగ్ర సర్వే నిర్వహణ కల్లూరు మండల వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని ప్రజలందరూ సహకరించాలని తమ కుటుంబాలలో ఉన్న సభ్యుల సంఖ్య కుటుంబాల సంఖ్యను పిల్లల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని భారత జన గణ సర్వేకు సహకరించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైలర్స్ పోట్రు మధు, సత్యం మరియు ఏఎస్ఓ లు కవిత, సెల్ఫ్ డీలింగ్ అసిస్టెంట్ గోపాల్ రావు,టెక్నికల్ అసిస్టెంట్ ఉబ్బన నరేంద్ర శిక్షణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నేటితో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ కథ ముగిసింది... లైసెన్స్ రద్దు చేసిన ఆర్బీఐ

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రముఖ యూపీఐ ఆధారిత ఆర్థిక సేవల సంస్థ పేటీఎంకు చెందిన పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ లైసెన్సును రద్దు చేసింది. నేడు (ఏప్రిల్ 24వ తేదీన) పనివేళలు ముగిసిన తర్వాత ఈ రద్దు నిర్ణయం అమల్లోకి వస్తుందని ఆర్బీఐ ఒక అధికారిక ప్రకటనలో స్పష్టం చేసింది.బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949, సెక్షన్ 22(4) కింద ఈ చర్యలు తీసుకున్నట్లు ఆర్బీఐ తెలిపింది. ఈ నిర్ణయంతో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ తక్షణమే ఎలాంటి బ్యాంకింగ్ కార్యకలాపాలు నిర్వహించకుండా నిషేధం విధించింది. బ్యాంకు వద్ద ఉన్న డిపాజిటర్లందరికీ వారి డబ్బును తిరిగి చెల్లించేందుకు సరిపడా నగదు నిల్వలు ఉన్నాయని స్పష్టం చేసింది.బ్యాంకు కార్యకలాపాలు డిపాజిటర్ల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఉండటం, యాజమాన్యం తీరు ప్రజాప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉండటం, లైసెన్స్ షరతులను ఉల్లంఘించడం వంటి కారణాలతో లైసెన్సును రద్దు చేసినట్లు ఆర్బీఐ వివరించింది. గతంలో 2022 మార్చి నుంచి కొత్త కస్టమర్ల చేరికపై, 2024 జనవరి నుంచి డిపాజిట్లు, టాప్-అప్లపై ఆర్బీఐ ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా పూర్తిస్థాయిలో లైసెన్సును రద్దు చేస్తూ కఠిన నిర్ణయం తీసుకుంది.

# తిర్లాపురం గ్రామంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం.

**చింతకాని ఏప్రిల్ 24 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు .**



చింతకాని మండల పరిధిలో తెల్లాపురం గ్రామంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా తెల్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు హాజరయ్యారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ. భారతదేశంలో ప్రతి ఏటా ఏప్రిల్ 24న జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం జరుపుకుంటారు. గ్రామీణ స్వయం పాలనను బలోపేతం చేయడం మరియు ప్రజాస్వామ్య వికేంద్రీకరణను గుర్తించడం ఈ రోజు యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఉమారాణి, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు, బండి రేణుక, లక్ష్మీపతి , గోదా శీను, బండి వెంకటేశ్వర్లు, గోదా వెంకన్న, సికిందర్, మడిపల్లి మంగ రావు, మడిపల్లి వెంకమ్మ , తదితరులు పాల్గొన్నారు.

## మహాధర్నా విజయ వంతం ఎండను సైతం లెక్కచేయకుండా.కదం తొక్కిన రైతాంగం..

**ఖమ్మం ఏప్రిల్ 24 ప్రజా వేదిక న్యూస్:**

ఖమ్మం రైతులు వ్యవసాయానికి పెట్టుబడులు పెట్టి సరైన గిట్టుబాటు రాక అనేక ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం మాత్రం వారిపై కొంచమైనా కనికరం చూపడం లేదు

తక్షణమే మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి వెంటనే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆవేదన ఆక్రందనతో ఉన్న మొక్కజొన్న రైతంగం వేసవిలో 45 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్న తమ సమస్యల పరిష్కారం కోసం దానిని సైతం లెక్కచేయకుండా కదం తొక్కి ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేసి తమ నిరసన తెలియజేశారు జిల్లా వ్యాప్తంగా ఈ రోజు బి ఆర్ ఎస్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలోనిర్వహించిన మహా ధర్నా కార్యక్రమం సూపర్ సక్సెస్ అయ్యింది జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులకు రైతుల ఆవేదన వినిపించేంతవరకు రైతులు పి క్కటిలె విధంగా నినాదాలు చేశారు రాష్టంలో ఒకపక్క ఆర్టీసీ



కార్మికుల ఆత్మహత్యలు మరోపక్క విద్యుత్ ఆర్టిజెన్ల మరియు రిటైర్ అయిన ఉద్యోగులు ఆర్తనాదాలు ఆశ అంగన్వాడి కార్యకర్తల వేతన సమస్యలతో రాష్ట్రం అట్టడుగుతుంటే రో మ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి పీడే లు వాయించుకున్న చందంగా మంత్రులు వ్యవహరిస్తున్నారని ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధు, వ్యాఖ్యానించారు జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ జిల్లా కమిటీ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం ఇకనైనా దిగిరాకుంటే మరొ కార్యచరణకు సిద్ధం కానట్లు పార్టీ వర్గాలు తెలిపాయి

జిల్లా నలుమూలల నుండి స్వచ్ఛందంగా తరలివచ్చిన రైతంగానికి మహా ధర్నా విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ కమిటీ తరఫున ధన్యవాదాలు

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్, రాజ్యసభ సభ్యులు ముద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు పువ్వాడ అజయ్ కుమార్, కందాల ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, మండల పార్టీ అధ్యక్షులు పున్నం బ్రహ్మయ్య, బెల్లం వేణుగోపాల్, ఇంటర్ శేఖర్, జిల్లాలోని పలువు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులకు రైతుల పక్షన మాట్లాడే అర్హత లేదు..

### -బచ్చలకూరి నాగరాజు..

**నేలకొండపల్లి ఏప్రిల్ 24 ప్రజావేదిక న్యూస్**



కలెక్టరేట్లో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి ఖమ్మంజిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, ఘాటుగా విమర్శించారు ... బిఆర్ఎస్ నాయకులు రైతుల పక్షాన ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు..మీకు రైతుల పక్షాన మాట్లాడే అర్హత లేదన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో చరిత్రలో పండనంతా విధంగా గత సంవత్సరం,ఈ సంవత్సరం వరి,మొక్కజొన్న పండడం హర్షనీయమన్నారు..రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు.. దానికి తక్కట్టుగానే ప్రభుత్వం అన్ని విధాలుగా రైతు పండించిన పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేయడానికి కోనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు..రైతులు పండించిన పంటను చివరి గింజ వరకు కోనుగోలు చేస్తామన్నారు..వీరు మోసలి కన్నీరు కారుస్తూ, సానుభూతిని తెలియజేయనవసరం లేదని హెచ్చరించారు..రైతులు అంత యార్డ్ లలో బస్తాలను కాటాలు వేసుకునే పనుల్లో ఉన్నారు..రైతులకు అవసరం ఉన్న చోట కోనుగోలు కేంద్రాలను తెరిచి,ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం సృష్టమైన ఆదేశాలు జారీ చేసింది అని పేర్కొన్నారు..ప్రభుత్వానికి ఎంత కష్టమైన,నష్టమైనా భారించడానికి సిద్ధంగా ఉన్నామని బచ్చలకూరి నాగరాజు, అన్నారు..

## ఇరాన్ ముందు ఇప్పుడు రెండే మార్గాలు ఉన్నాయి: పీట్ హెగ్‌సెత్

**-ఇరాన్‌పై నౌకా దిగ్బంధనాన్ని తీవ్రతరం చేసిన అమెరికా**

అణు ఒప్పందం లేదా ఆర్థిక పతనం అనే స్పష్టమైన ఎంపికను ఇచ్చిన యూఎస్

హెచ్చరికలు పెడచెవిన పెట్టిన నౌకపై కాల్పులు జరిపిన అమెరికా దళాలు

హర్మూజ్ జలసంధి గుండా వెళ్లాలంటే తమ అనుమతి తప్పనిసరి అని స్పష్టం

అవసరమైతే భారీ సైనిక చర్యలకు సిద్ధంగా ఉన్నామని ప్రకటన

ఇరాన్‌పై అమెరికా తన సైనిక ఒత్తిడిని మరింత తీవ్రతరం చేసింది. 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' పేరుతో చేపట్టిన నౌకా దిగ్బంధనాన్ని గంటగంటకూ కఠినతరం చేస్తున్నామని శుక్రవారం ప్రకటించింది. ఇరాన్ ముందు రెండే మార్గాలున్నాయని, అణు ఒప్పందానికి అంగీకరించడం లేదా తీవ్ర ఆర్థిక పతనానికి సిద్ధమవడం అని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్ స్పష్టం చేశారు.

పెంటగాన్‌లో విలేకరులతో మాట్లాడిన హెగ్‌సెత్, ఈ ఆపరేషన్ కొద్ది వారాల్లోనే



నిర్ణయాత్మక ఫలితాలను ఇచ్చిందని తెలిపారు. "ఇరాన్ అణుబాంబును కలిగి ఉండటానికి వీల్లేదు అన్నదే మా లక్ష్యం. ఒమన్ గల్ఫ్ నుంచి అంతర్జాతీయ జలాల వరకు మా నౌకాదళం కఠిన దిగ్బంధనాన్ని అమలు చేస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా ఇరాన్ పోర్టులకు వచ్చే, వెళ్లే ప్రతి నౌకను వెనక్కి పంపుతున్నాం" అని వివరించారు. మరో ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ కూడా త్వరలో ఈ ఆపరేషన్‌లో చేరనుందని ఆయన తెలిపారు.

బలప్రయోగానికి వెనుకాడబోమని అమెరికా ఇప్పటికే నిరూపించినట్లు జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్, జనరల్ డాన్ కెయిన్ తెలిపారు. ఈ వారంలో సముద్రంలో ఓ భారీ కంటైనర్ నౌక తమ హెచ్చరికలను పట్టించుకోలేదని, దీంతో దాని ఇంజిన్ రూమ్‌లోకి కాల్పులు జరిపి, మెరైన్లు దానిని స్వాధీనం చేసుకున్నారని వివరించారు. హిందూ-పసిఫిక్, హిందూ మహాసముద్ర ప్రాంతాల్లో ఆంక్షలున్న ఇరాన్ ఆయిల్ ట్యాంకర్లను కూడా అడ్డుకున్నట్లు ధృవీకరించారు.

"హర్మూజ్ జలసంధి నుంచి ఏ నౌక ప్రయాణించాలన్నా.. అమెరికా నౌకాదళం అనుమతి తప్పనిసరి" అని హెగ్‌సెత్ తేల్చి చెప్పారు. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ దళాలు సముద్రపు దొంగల్లా, ఉగ్రవాదుల్లా ప్రవర్తిస్తున్నాయని ఆరోపించారు. ఇరాన్ సముద్రంలో మైన్‌లను అమర్చితే.. ఏమాత్రం సంకోచించకుండా వారి ఫాస్ట్ బోట్లను ధ్వంసం చేస్తామని హెచ్చరించారు.అధ్యక్షుడు ట్రంప్ ఒప్పందం కోసం వెంపర్లాడడం లేదని, అయితే ఇరాన్ తన అణు ఆశయాలను వదులుకుంటే చర్చలకు ద్వారాలు తెరిచే ఉంటాయని హెగ్‌సెత్ పేర్కొన్నారు. మరోవైపు, ఆదేశాలు వస్తే భారీ సైనిక చర్యలు చేపట్టేందుకు తమ దళాలు సిద్ధంగా ఉన్నాయని జనరల్ కెయిన్ స్పష్టం చేశారు. ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన హార్ముజ్ జలసంధిలో ఈ పరిణామాలు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి.